తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, సెప్టెంబర్ 25, 2025 | సంపుటి-1 సంచిక-284 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

సీఎంకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన రాజిరెడ్డి

## నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు



నర్సాపూర్, (సిరిన్యూస్) నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన సిరి దినపత్రికతో మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని. ఈ నిధులు రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధిలైట్లు, మౌలిక వసతుల మెరుగుదలకు ఉపయోగపడనున్నట్లు తెలిపారు.

2



# రూ.కోటి 16 లక్షల పన్ను ఎగనామం!

## సోలార్ కంపెనీల మాయాజాలం

- లెక్కలు తేల్చిన పంచాయతీ కార్యదర్శులు
- 8 ఏళ్ళుగా నిద్రావస్థలో పంచాయతీ అధికారులు
- సోలార్ మత్తులో తూగుతున్న అధికారగణం ?
- వసూలు చేస్తే పంచాయతీల అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే పన్ను వసూలు

3



ఒకటి కాదు..రెండు కాదు...ఏకంగా రూ.కోటి 16 లక్షల పన్నుకు సోలార్ కంపెనీలు ఎగనామం పెట్టాయి. అధికారులు లెక్కలు తీయడంతో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. 8 ఏళ్ళుగా గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులను కట్టకుండా ఎగవేస్తున్న సోలార్ కంపెనీలపై జిల్లా పంచాయతీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. ఓవైపు సర్కారు భూములను అప్పనంగా కబ్జా చేసి ప్లాంట్లను ఏర్పాటు చేయగా, మరోవైపు కుంటలను సైతం వదలకుండా నిర్వీర్యం చేస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూశారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దానికితోడు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు తక్కువ ధరలకు భూములు పొంది పంచాయతీల అభివృద్ధికి పన్ను చెల్లించాల్సి ఉండగా ఎగనామం పెట్టారు. 8 ఏళ్ళుగా ఇలా ఎగనామం పెట్టిన పన్ను ఏకంగా రూ.కోటి 16 లక్షలు ఉందంటే సోలార్ కంపెనీల అక్రమాల పుట్ట ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నును వసూలు చేయకుండా ఇన్నేళ్ళుగా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదే సదరు పంచాయతీ అధికారులే సమాధానం చెప్పాలి.

(టేక్మాల్-సిరి న్యూస్)



## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- ఆయుష్మాన్ భారత్ ను సద్వినియోగం చేసుకోవాలి
- తూప్రాన్ లో ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

2

## క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలి

### క్రైమ్ హాట్ స్పాట్‌లను గుర్తించాలి

- పెండింగ్ కేసులపై దృష్టిపెట్టాలి
- నిఘా కట్టుదిట్టం చేయాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

11



## వరిధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

- కొనుగోలులో సమస్యలు తలెత్తకూడదు
- పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలి
- గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు రూ.2,389
- సాధారణ రకానికి క్వింటాకు రూ.2,369
- 04 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అంచనా
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

8

# నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు



## నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

### సీఎంకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన రాజిరెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబర్ 24 (సిరిన్యూస్)** నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన ్ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన సిరి దినపత్రికతో మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని. ఈ నిధులు రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధిలైట్లు, మౌలిక వసతుల మెరుగుదలకు ఉపయోగపడనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నర్సాపూర్ మున్సిపాలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్‌మెంటల్ పనుల కోసం రూ.15.00 కోట్ల మొత్తానికి అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు.

### మరిన్ని నిధులు

తర్వలోనే టీయూఎఫ్ఐడీసీ ద్వారా మరో రూ.30 కోట్లు నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కోసం వస్తాయని ఈ నిధులు ద్వారా నర్సాపూర్ పట్టణానికి ఒక కొత్త రూపురేఖలు వస్తాయని రాజిరెడ్డి తెలిపారు. నర్సాపూర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామికి ఆవుల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### నిధుల కేటాయింపు ఇలా...

1. నర్సాపూర్‌లో కోమటికుంట అభివృద్ధి, సుందరీకరణకు రూ.120 లక్షలు
2. నర్సాపూర్ రాయరావు చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.120 లక్షలు
3. నర్సాపూర్ కొమటి కుంట నుండి జాతీయ రహదారి 765D వరకు నీటి కాలువ నిర్మాణంకు రూ.50 లక్షలు
4. పోలీస్ స్టేషన్ నుండి తుఫాను నీటి కాలువ నిర్మాణంకు రూ.50 లక్షలు
5. నర్సాపూర్ మున్సిపాలిటీలోని అల్ చికెన్ సెంటర్ కు ఎదురుగా పోలీస్ స్టేషన్ నుండి మారుతి వరకు సీసీ రోడ్డు కోసం రూ.30లక్షలు
6. నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 8, 15 వద్ద సాయి డీలక్స్ థియేటర్ నుండి పోస్టాఫీసు వరకు సీసీ రోడ్డు ఏర్పాటు, సీసీ డ్రైనేజీ నిర్మాణంకు రూ.50 లక్షలు
7. జాతీయ రహదారి 765D (మెదక్ రోడ్) నుండి డీఆర్‌సీసీ షెడ్ వరకు సీసీ రోడ్డు వేయుటకు రూ.180 లక్షలు
8. నర్సాపూర్ మున్సిపాలిటీలో నాగా మోటార్స్ నుండి నర్సాపూర్ మునిసిపాలిటీలోని వార్డు నెం.9 వద్ద అమ్మ ఆసుపత్రికి సిసి, డ్రైనేజీ నిర్మాణంకు రూ.50 లక్షలు
9. పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన పిల్లల పార్కు అభివృద్ధికి రూ.30 లక్షలు
10. మున్సిపాలిటీలో తూప్రాన్ రోడ్డు నుండి హన్మంతపూర్ పోచ్చమ్మ ఆలయానికి సిసి రోడ్డు ఏర్పాటుకు రూ.85 లక్షలు
11. వార్డు నంబర్ 9లో నాగా మోటార్స్ నుండి నర్సాపూర్ X రోడ్ వరకు సీసీడ్రైనేజీ నిర్మాణంకు రూ.30 లక్షలు
12. నర్సాపూర్‌లో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు రూ.120 లక్షలు
13. నర్సాపూర్ రాయరావు చెరువు వద్ద నిర్మాణ ఎస్‌టీపీ సీసీ రోడ్లు, మునిసిపల్ నుండి సీసీ కాలువల నిర్మాణంకు రూ.70 లక్షలు
14. నర్సాపూర్‌లోని గంగమ్మ చౌరస్థా పక్కన వాటర్ ప్లాంట్ రూ.35 లక్షలు
15. వార్డు 1 లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ, డ్రైనేజీ నిర్మాణంకు రూ.30 లక్షలు
16. వార్డ్ 2లో వివిధ ప్రదేశాలలో సిసి రోడ్లు వేయడం, కాలువల నిర్మాణంకు రూ.30 లక్షలు
17. వార్డ్ నెం.3లో రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ, డ్రైనేజి నిర్మాణంకు రూ.30 లక్షలు
18. వార్డ్ నెం.4 సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ, డ్రైనేజి నిర్మాణంకు రూ.30 లక్షలు
19. వార్డ్ నెం.5లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణంకు రూ.30 లక్షలు
20. వార్డ్ నెం.6 లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ డ్రైనేజి నిర్మాణంకు రూ.30 లక్షలు
21. నర్సాపూర్ వార్డ్ నెం.7లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ డ్రైనేజి నిర్మాణంకు రూ.30 లక్షలు
22. నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డ్ నెం.8 లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ రకాల సీసీ డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు
23. నర్సాపూర్ వార్డ్ నెం.9 లో వివిధ ప్రదేశాలలో సిసి రోడ్లు వేయడం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.60 లక్షలు
24. నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డ్ నెం.10లో వివిధ ప్రదేశాలలో సిసి రోడ్లు వేయడం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు
25. నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డ్ నెం. 11లో వివిధ ప్రదేశాలలో సిసి రోడ్ల ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు
26. నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డ్ నెం.12లో సీసీ రోడ్లు వేయడం, వివిధ ప్రదేశాలలో సిసి డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు
27. నర్సాపూర్ వార్డ్ నెం.13లో సీసీ రోడ్ల ఏర్పాటు, వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు
28. వార్డ్ నెం. 14లో సిసి రోడ్లు వేయడం, వివిధ ప్రదేశాలలో సిసి, కాలువల నిర్మాణానికి రూ.30 లక్షలు
29. వార్డ్ నెం.15 లో వివిధ ప్రదేశాలలో సిసి రోడ్ల ఏర్పాటు, సిసి కాలువల నిర్మాణానికి రూ.30 లక్షలు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- **మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**తూప్రాన్, సెప్టెంబర్, 24 (సిరి న్యూస్) :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు బుధవారం తూప్రాన్ లోని గవర్నమెంట్ ఆసుపత్రిని సందర్శించారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సూపరిండెంట్ అమర్ సింగ్ తో పాటు డాక్టర్ల తో మాట్లాడి హాస్పటల్ కి కావాల్సిన ఎక్విప్మెంట్స్, ఇతర పరికరాల కోసం నివేదిక తయారుచేసి ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆయుష్మాన్ భారత్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందిచాలనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, కౌన్సిలర్ నర్సోజీ, తూప్రాన్, చేగుంట, మనోహరాబాద్ మండలాల బీజేపీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హాస్పిటల్ సూపరిండెంట్ అమర్ సింగ్, ఎస్సై శివానందం, వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ.కోటి 16 లక్షల పన్ను ఎగనామం!

## సోలార్ కంపెనీల మాయాజాలం

**ఒకటి కాదు..రెండు కాదు...ఏకంగా రూ.కోటి 16 లక్షల పన్నుకు సోలార్ కంపెనీలు ఎగనామం పెట్టాయి. అధికారులు లెక్కలు తీయడంతో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. 8 ఏళ్ళుగా గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులను కట్టకుండా ఎగవేస్తున్న సోలార్ కంపెనీలపై జిల్లా పంచాయతీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. ఓవైపు సర్కారు భూములను అప్పనంగా కబ్జా చేసి ప్లాంట్లను ఏర్పాటు చేయగా, మరోవైపు కుంటలను సైతం వదలకుండా నిర్వీర్యం చేస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూశారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దానికితోడు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు తక్కువ ధరలకు భూములు పొంది పంచాయతీల అభివృద్ధికి పన్ను చెల్లించాల్సి ఉండగా ఎగనామం పెట్టారు. 8 ఏళ్ళుగా ఇలా ఎగనామం పెట్టిన పన్ను ఏకంగా రూ.కోటి 16 లక్షలు ఉందంటే సోలార్ కంపెనీల అక్రమాల పుట్ట ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నును వసూలు చేయకుండా ఇన్నేళ్ళుగా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదే సదరు పంచాయతీ అధికారులే సమాధానం చెప్పాలి.**

- **లెక్కలు తేల్చిన పంచాయతీ కార్యదర్శులు**
- **8 ఏళ్ళుగా నిద్రావస్థలో పంచాయతీ అధికారులు**
- **సోలార్ మత్తులో తూగుతున్న అధికారగణం ?**
- **వసూలు చేస్తే పంచాయతీల అభివృద్ధి**
- **జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే పన్ను వసూలు**

**(టేక్మాల్-సిరి న్యూస్) :** టేక్మాల్ మండలంలోని సోలార్ కంపనీలు ఎనిమిదేళ్లుగా గ్రామ పంచాయతీలకు పన్ను కట్టకుండా ఎగవేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. సోలార్ కంపెనీలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు నోటీసులు అందజేశారు. 8 సంవత్సరాలకు ఎంత పన్ను వస్తుందని పంచాయతీ కార్యదర్శులు రూరల్ ప్లాంట్ ను సందర్శించి పన్నులను లెక్కించారు. పన్నులన్నీ అప్పుడే చెల్లించామంటూ సోలార్ కంపనీలు స్పందించక పోవడంతో అధికారులు పలుమార్లు నోటీసులు అందజేసి జిల్లా అధికారుల అదేశాల మేరకు సోలార్ కంపెనీలకు పన్ను డిమాండ్ నోటీసులను అందించారు.



### ఎగనామం పెట్టిన పన్నుల వివరాలు...

టేక్మాల్ మండల పరిధిలోని ఉన్న కోరంపల్లి సోలార్ కంపెనీ రూ.41,32,078, టేక్మాల్ సోలార్ ప్లాంట్ రూ.15,30,143, హాసన్ మహమ్మద్ పల్లి సోలార్ కంపెనీ రూ.9,51,177, ఎల్లంపల్లి సోలార్ ప్లాంట్ 5,27,830, ఎలకుర్తి సోలార్ రూ.28,41,210, కాదులూరు సోలార్ రూ.8,09,300, సాలోజి పల్లి సోలార్ రూ.8,03,460 లు మొత్తం రూ.కోటి 16 లక్షల పన్ను (ట్యాక్స్) వివరాలను డిమాండ్ నోటిసులో పంచాయతీ అధికారులు అందజేశారు. పల్వంచ సోలార్ కొంత మేరకు పన్ను కట్టినా అది సరిగా లేదని, ఆ పన్ను వివరాలను పరిశీలించి మరింత పెంచేందుకు గాను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు చెప్పారు. పన్ను కట్టనట్లయితే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కరెంట్ బిల్లు కట్టకపోతే ఎవరైతే మాకేంటీ అంటూ విద్యుత్ శాఖ అధికారులు వాళ్ల సిబ్బందితో సదరు ఇండ్లకు, ప్రైవేట్ కంపనీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సైతం కరెంట్ సరాఫరానే నిలిపి వేసి బిల్లులు కట్టించుకున్న సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి.

### సోలార్ కంపెనీలు కట్టకున్నా పర్వాలేదా ?

సూర్యరశ్మితో సోలార్ ప్లాంట్లు అదే కరెంట్ ఉత్పత్తి కేంద్రం(కంపనీ)లు గ్రామ పంచాయతీలకు పన్ను కట్టకపోయినా వర్వలేదు అనుకున్నరేమో సోలర్ విద్యుత్ నిర్వాహకులు కరెంటోళ్లం మాకు పంచాయతీ పన్ను ఉండదని అనుకున్నారో లేక అడిగేవారు లేరని దర్జాగా గ్రామ పంచాయతీలకు ఎనిమిదేళ్లుగా పన్ను కట్టకుండా ఎగవేస్తున్నారు. సోలార్ ప్లాంట్ల అవినీతి బాగోతాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. అధికారుల అలసత్వమో, పాలకుల నిర్లక్ష్యమో తెలియదు గానీ గత ఎనిమిదేళ్లుగా గ్రామ పంచాయతీ పన్ను ఎగవేస్తు ఆదాయం గడిస్తూ పన్ను రూపంలో లక్షల్లో పంచాయతీలకు నష్టం జరిగిందన్నది నిజం. ఎట్టకేలకు పంచాయతీలకు సోలార్ ప్లాంట్లు పన్ను కడితే రూ.కోటి 16 లక్షల ఆదాయం సమకూరనుంది. ఈ ఆదాయంతో గ్రామాభివృద్ధి జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగా సోలార్ ప్లాంట్ల యజమాన్యం నుండి రాబట్టాల్సిన పన్నును రాబట్టకుండా మామూళ్ల మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### నోటీసులతోనే సరి పెడతారా ?

జిల్లా పంచాయతీ అధికారులు నోటీసులు ఇస్తాం, వసూలు చేస్తాం అంటూ కాలయాపన తప్ప ఏమీ చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ సోలార్ అవినీతి అక్రమాలపై కథనాలు రాయడంతో పంచాయతీలకు కోటి 16 లక్షల ఆదాయం రానున్నట్లు పంచాయతీ కార్యదర్శులు లెక్కలు చేసి మరిచిపోయారు. ఆదాయాన్ని సమకూరే విధంగా అవకాశం ఉన్నా సద్విని యోగం చేసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి సోలార్ కంపెనీల నుంచి రావలసిన పంచాయితీల పన్ను కట్టించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.









# సిరి ఆధ్యాత్మికం

## శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం



## ఓం శ్రీ మాత్రే నమః

### దేవి దశనామ స్తోత్రము

*గంగా భవానీ గాయత్రీ;*
*కాళీ లక్ష్మీ సరస్వతీ।*
*రాజరాజేశ్వరీ బాలా;*
*శ్యామలా లలితా దశ॥*
*నమస్తే శరణ్యే శివే సానుకంపే;*
*నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే।*
*నమస్తే జగద్వంద్య పాదారవిందే;*
*నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥*




## కుష్మాండ

*సురా సంపూర్ణ కలశం;*
*రుధిరాప్లుతమేవ చ।*
*దధానా హస్త పద్మాభ్యాం;*
*కుష్మాండ శుభదాస్తు మే॥*

దుర్గామాత యొక్క నాలుగవ స్వరూప నామము కూష్మాండ. దరహాసము చేయుచు అవలీలగా బ్రహ్మాండమును సృజించినది. కావున ఈ దేవి కూష్మాండ అను పేరుతో విఖ్యాతిగాంచినది. ఈ జగత్ సృష్టి జరుగక ముందు అంతటనూ గాఢమైన అంధకారమే అలుముకొని ఉండెను. అప్పుడు ఈ దేవి తన దరహాస మాత్రము చేతనే ఈ బ్రహ్మాండమంతయునూ సృజించెను. కావున ఈమె సృష్టికి ఆదిశక్తి. ఈ సృష్టి రచనకు పూర్వం బ్రహ్మాండమునకు అస్తిత్వమే లేదు. ఈమె సూర్య మండలాంతర్వర్తిని. సూర్య మండలమున నివసింపగల శక్తి సామర్థ్యములు ఈ కూష్మాండా దేవికే కలవు. ఈమె శరీర కాంతి వెలుగులు సూర్య కిరణ ప్రభల వలే దేదీప్యమానముగా వెలుగొందుచుండును. ఈమె తేజస్సు నిరూపమానము. దానికి అదే సాటి. ఇతర దేవతలెవ్వరూ ఈమె తేజః ప్రభావములతో తులతూగ జాలరు. ఈమె యొక్క తేజో మండల ప్రభావముననే దశదిశలు వెలుగొందుచున్నవి. బ్రహ్మాండము నందలి సకల వస్తువులలో ప్రాణులలో గల తేజస్సు ఈ కూష్మాండా దేవి ఛాయయే.

ఈమె ఎనిమిది భుజములతో విరాజిల్లు చుండును. అందువలన ఈమె 'అష్టభుజాదేవి' అను పేరుతో కూడా ప్రసిద్ధిగాంచినది. ఈమె ఏడు చేతులలో వరుసగా కమాండులువు, ధనుస్సు, బాణము, కమలము, అమృత కలశము, చక్రము, గద ప్రకాశిస్తూ ఉంటాయి. ఎనిమిదవ చేతిలో సర్వసిద్ధులను, నిధులను ప్రసాదించు జపమాల ఉంటుంది. ఈమె కూడా సింహ వాహనయే. సంస్కృతము నందు కూష్మాండము అనగా గుమ్మడికాయ. కూష్మాండబలి ఈమెకు అత్యంత ప్రీతికరము. అందువలన కూడా ఈమె కుష్మాండ గా పిలవబడుతుంది.

నవరాత్రి ఉత్సవములలో నాలుగవ రోజున కుష్మాండా దేవి స్వరూపముననే దుర్గామాత భక్తుల పూజలను అందుకుంటుంది. ఈరోజు సాధకుని అనగా భక్తుని మనస్సు అనాహత చక్రమునందు స్థిరమగును. కావున ఈ దినమున సాధకుడు (ఉపాసకుడు) మిక్కిలి పవిత్రమైన నిశ్చలమైన మనస్సుతో కూష్మాండాదేవి స్వరూపమునే ధ్యానించుచు పూజలు సలుపవలెను. భక్తులు ఈ దేవిని చక్కగా ఉపాసించుటచే పరితృప్తయై ఈమె వారి రోగములను, శోకములను రూపుమాపుచున్నది. ఈమె భక్తులకు ఆయురారోగ్యయశోబలములు సౌభాగ్యములు వృద్ధి చెందుతాయి. కొద్దిపాటి భక్తి సేవలకు ఈ దేవి మిక్కిలి ప్రసన్నురాలగును. మానవుడు నిర్మల హృదయముతో ఈమెను సేవించినచో సులభముగా పరమపదము ప్రాప్తించును.

శాస్త్రముల యందును పురాణముల యందును పేర్కొనబడిన రీతిగా విధివిధానమును అనుసరించి మనము దుర్గాదేవిని ఉపాసించుచు అనవరతము భక్తి మార్గమున అగ్రేసరులమై ఉండవలెను. ఈ తల్లి భక్తి సేవా మార్గమునందు కొద్దిగా పురోగమించినను సాధకునకు ఈమె కృపానుభవము అవశ్యము లభించి తీరును. ఫలితముగా దుఃఖ రూప సంసారమంతయును భక్తులకు సుఖదాయకము సుగమము అగును. మనుష్యుడు సహజముగా భవసాగరమును తరించుటకు ఈ తల్లి యొక్క ఉపాసన మిక్కిలి సులభమైన శ్రేయస్కరమైన మార్గము. మనుష్యుడు ఆది వ్యాధుల నుండి సర్వదా విముక్తుడగుటకును సుఖ సమృద్ధిని ఉన్నతిని పొందుటకును కూష్మాండా దేవిని ఉపవాసించుటయే రాజమార్గము. కనుక లౌకిక, పారలౌకిక ఉన్నతిని కాంక్షించువారు ఈమె ఉపాసన యందే సర్వదా తత్పరులై ఉండవలెను.

దుర్గామాత యొక్క నాలుగవ స్వరూప నామము కూష్మాండ. దరహాసము చేయుచు అవలీలగా బ్రహ్మాండమును సృజించినది. కావున ఈ దేవి కూష్మాండ అను పేరుతో విఖ్యాతిగాంచినది. ఈ జగత్ సృష్టి జరుగక ముందు అంతటనూ గాఢమైన అంధకారమే అలుముకొని ఉండెను. అప్పుడు ఈ దేవి తన దరహాస మాత్రము చేతనే ఈ బ్రహ్మాండమంతయునూ సృజించెను. కావున ఈమె సృష్టికి ఆదిశక్తి. ఈ సృష్టి రచనకు పూర్వం బ్రహ్మాండమునకు అస్తిత్వమే లేదు. ఈమె సూర్య మండలాంతర్వర్తిని. సూర్య మండలమున నివసింపగల శక్తి సామర్థ్యములు ఈ కూష్మాండా దేవికే కలవు. ఈమె శరీర కాంతి వెలుగులు సూర్య కిరణ ప్రభల వలే దేదీప్య మానముగా వెలుగొందు చుండును. ఈమె తేజస్సు నిరూపమానము. దానికి అదే సాటి. ఇతర దేవతలెవ్వరూ ఈమె తేజః ప్రభావములతో తులతూగ జాలరు. ఈమె యొక్క తేజో మండల ప్రభావముననే దశదిశలు వెలుగొందుచున్నవి. బ్రహ్మాండము నందలి సకల వస్తువులలో ప్రాణులలో గల తేజస్సు ఈ కూష్మాండా దేవి ఛాయయే.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
**చొదూరి నరసింహారావు**
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# కార్యచరణ రూపొందించాలి



- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి

**మనోహరాబాద్, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతులు ఇచ్చిన దరఖాస్తులపై కార్యచరణ రూపొందించాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి రెవెన్యూ అధికారులకు, జిపిఓలకు, సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ కౌశికా రెడ్డి, జిపిఓ లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో సదా బైనామాలు, అసైన్డ్ భూములు, భూదాన్ భూములు, నిషేధిత భూములు, భూభారతి తదితర దరఖాస్తులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సదా బై నామ దరఖాస్తులపై, అసైన్డ్ భూములపై రెండు కమిటీలు వేసి దరఖాస్తుదారునికి సర్వేయర్ ద్వారా జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మ్యాప్ ను రూపొందించాలన్నారు. ఈ సర్వే కొరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొజిషన్ నివేదిక కూడా తయారు చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ లో ప్రతి సాదా బైనామా దరఖాస్తు ను నోటీసులు జారీ చేసే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూదాన్ భూములను గుర్తించి సర్వేయర్ ద్వారా మ్యాప్ ను తయారు చేయాలన్నారు. ఇకపోతే నిషేధిత భూములకు సంబంధించిన ఐదు నివేదికలు తయారు చేసి సరి చూడాలన్నారు. వ్యవసాయేతర భూములకు సంబం ధించిన వివరాలను సబ్ రిజిస్టర్ నుండి వచ్చిన నిషేధిత భూములను కూడా పరిశీలించాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను ఎప్పటికప్పుడు విచారణ చేపట్టి పెయింటింగ్ లో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని సూచించారు.

# ఆవుల రాజిరెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

- మాసాయిపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**మాసాయిపేట సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :**కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో పార్టీలకు అతీతంగా మాసాయిపేట మండలంలోని చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో కొలుకూరి రంగారెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నర్సాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాసాయిపేట ముద్దుబిడ్డ ఆవుల రాజిరెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ 35 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం నిత్యం ప్రజాపాలన కొనసాగిస్తూ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడెల పోచయ్య, ఇబ్రహీంపూర్ సొసైటి మాజీ చైర్మన్ బట్టి అంజాగౌడ్ లు పాల్గొన్నారు.

# వరిపంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**కొల్చారం సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని అంసన్ పల్లి సీతారాం తండాలో మండల వ్యవసాయ అధికారిని శ్వేత ఆధ్వర్యంలో బుధవారం నాడు శాస్త్రవేతల వరి పంటల పరిశీలిచడం జరిగింది వరి లో కంకినాలి, మేడవేరుపు, కాటుక తెగులు, కాండం కుళ్ళు తెగులు గమనించడం జరిగింది ట్రైఫ్లోసిస్ట్రోబిన్+టేబుకానాజోలు 120gr/ఎకరా ఈ కార్యక్రమం లో kvk సైంటిస్ట్ రవి, ప్రతాప్ రెడ్డి ao aeo రైతులు పాల్గొనడం జరిగినట్లు ఆమె తెలిపారు

# తెలుగు తేజం రెడ్డిపల్లి వెంకటేశంకు సాహితీ కిరీటి

**నార్సింగి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడిగా చేస్తున్న రెడ్డిపల్లి వెంకటేశం కు మరో పురస్కారం వరించింది. శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28 న, ఆదివారం, హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియం లో జరగబోయే "శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవం" లో "తెలుగు తేజం" రెడ్డిపల్లి వెంకటేశం కు "సాహితీ కిరీటి" పురస్కారాన్ని బహుకరించనున్నారు. రెడ్డిపల్లి వెంకటేశం గతంలో "తెలుగు తేజం"పురస్కారం తో పాటు అనేక పురస్కారాలు సైతం అందుకున్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామానికి చెందిన వెంకటేశం తన చిన్ననాటి నుంచే తెలుగు భాష పై మక్కువ పెంచుకుని కవితలు, పద్యాలు, పాటలు, వ్యాసాలు రాశారు. వివిధ అవధానాలలో పాల్గొని అనేక పురస్కారాలు అందుకున్నారు. ఇప్పుడు "సాహితీ కిరీటి" అందుకోనుండడం పై భాషాభిమానులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవి చందర్, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# చేగుంటలో కార్డెన్ సెర్చ్



**చేగుంట సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో మెదక్ ఏస్పీ డి వి శ్రీనివాసరావు ఆదేశానుసారం తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 110 మంది పోలీస్ సిబ్బంది తో కార్డెన్ సేర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి చేగుంటలో పలు వీధుల గుండా తనిఖీలు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 79 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల్లో అభద్రతాభావం పోగొట్టి, భరోసా కల్పించడం కోసమే కార్డెన్ సేర్చ్ నిర్వహించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేర రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్



**మెదక్ సెప్టెంబర్ 24 (సిరిన్యూస్) :** హవేలీ ఘన్పూర్ మండలం కొచ్చేరువు తండా గ్రామపంచాయతీ పరిధి లోని గాజులవాయి తాండలో బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయంలో గిరిజన మహిళలు బోనాలు సమర్పించి,గిరిజన వేషాధారణలో నృత్యం చేసి బొగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జగదాంబ మాత దీక్ష స్వాముల ఆధ్వర్యంలో ప్రతి ఇంటి ముందు హోమం నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.ఈ సందర్భంగా దీక్ష స్వామి శ్రీను నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ భవాని మాత అమ్మవారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని గుర్తు చేశారు,స్వామి మరియు అమ్మ వారి దయతో తెలంగాణ ప్రజలు పాడిపంట,ఆయువు ఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు,అదే విధంగా యువత ఆధ్యాత్మిక మార్గంలో న డుచుకోవాల ని, ఆ ధ్యాత్మిక త తోనే శాంతి,అహింస చేకూరతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భిల్య నాయక్,బిఆర్ఎస్ యువ నాయకులు శ్రీను నాయక్,ప్రవీణ్ నాయక్,సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివనాయక్,సుభాష్ నాయక్,నవీన్ నాయక్,శ్రీను నాయక్,నరేష్ నాయక్,అరుణ్ నాయక్,రవి నాయక్,దీక్ష సాములు మరియు తాండ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నుండి చెక్కుల పంపిణీ



**కొల్చారం సెప్టెంబర్ 24 ( సిరి న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని వై మాందాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు 1,42,000 చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేసినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలో శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అన్ని వర్గాల వారిని ఆపదలో ఆదుకుంటున్నారని ఆయన అన్నారు..

# నానబెట్టిన బియ్యం బతుకమ్మ



- ఆహ్లాదకర వాతావరణంలో బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల గీతాలు, గౌరమ్మ పూజలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని , ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి అన్నారు. నానబెట్టిన బియ్యం బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు సంక్షేమ శాఖల సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి, ఆడి, పాడి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా, ఆహ్లాదకర వాతావరణంలో నానబెట్టిన బియ్యం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ పండుగ పెద్దల అమావాస్య తరువాతి రోజు నుంచి ప్రారంభమై తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతుందన్నారు. పల్లెలు పట్టణాల్లో ఎక్కడ చూసినా తెలంగాణా సాంస్కృతిక పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు సృష్టిస్తుంది.ఈ వేడుకలలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, ఈ డిఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, చిల్డ్రన్స్ హోమ్ పిల్లలు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సంగారెడ్డి పట్టణంలో నీటి సమస్య పరిష్కరించాలి
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సంగారెడ్డి మున్సిపల్ కమిషన్, అధికారులతో వాటర్, సానిటేషన్, సెక్రికేషన్ గురించి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్షించారు. సంగారెడ్డి పట్టణ ప్రజలకు మంచి నీటి సరఫరా లో అధికారులు నిర్లక్ష్యం చెయ్యొదని ఎమ్మెల్యే సూచించారు. వాటర్ ప్రాబ్లమ్ మీద గ్రిడ్ వాళ్లతో టాక్స్ 25 శాతం మాత్రమే కలెక్ట్ అయిందని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేస్తూ మార్చు లోపల ఆస్తిపన్ను వసూలు చేయాల్సిందిగా సూచించారు. నీటి పన్ను బకాయిలు కోట్ల రూపాయలలో పేరుకుపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ బకాయిలన్నీ కూడా త్వరగా వసులు చేయాలని అధికారులకు సూచించారు. సంగారెడ్డి పట్టణానికి త్రాగు నీరు 10 ఎం ఎల్ డి అవసరం పడతాది కనీసం 7 ఎం ఎల్ డి కి తగ్గకుండా సరఫరా చేయాలని ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అక్టోబర్ 6న రాష్ట్రవ్యాప్త ఆందోళన




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని స్థానిక టి పి టి ఎఫ్ ఆఫీసులో భారత్ కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు బుధవారం నాడు చేయడం జరిగింది అనంతరం ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 6న రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో అధిక సంఖ్యలో కార్మికులు ఉద్యోగులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వివిధ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔర్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస రాష్ట్రంలో వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహించబడుతున్నాయి. ఫ్యాక్టరీలలో నిరంతరం ప్రమాదా లు జరుగుతున్నాయి. ఇప్పటికీ 40 వేల మంది కార్మికులు అత్యంత ప్రమాదకర స్థితిలోనూ మరో ఐదు వేల మంది తీవ్ర ప్రమాదకర స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ స్థితిలో వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం వర్కింగ్ కండిషన్ కోడు ద్వారా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ అధికారులను కుదించి, లేబర్ ఇన్స్పెక్టర్లను పిసిలేటర్స్ గా మార్చింది. ఈ చర్య కార్మిక వర్గ రక్షణ హక్కుకు భంగకరమైనది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కృష్ణ, మల్లయ్య, శ్రీకాంత్, అనిల్, నరసింహులు, ప్రవీణ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో శుభవర షాపింగ్ మాల్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సినీనటి మంగ్లీ, పాయల్, రాజ్పుత్



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం కరస్ గుత్తి రోడ్డు లో బుధవారం నూతనంగ ఏర్పాటుచేసిన శుభవర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రిబ్బెన కట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి, సంజీవరెడ్డి. సినీ నటులు మంగ్లీ, పాయల్, రాజ్పుత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభవర షాపింగ్ మాల్ ఈ నారాయణఖేడ్ మారుమూల ప్రాంతంలో షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శుభ వర షాపింగ్ మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ధరలో మంచి నాణ్యమైన దుస్తువులను సరసమైన ధరలకు విక్రయించి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాహెర్ హలీ, మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, దొండి రావు గోవింద్ రావు,శ్రీధర్ రెడ్డి,మొహినోద్దీన్,గౌస్ చిస్తి,విజయ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీవోస్ భవన్ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. టీఎన్జీవోస్ మహిళా నాయకులు, మహిళా ఉద్యోగుల తో కలిసి నిర్మలా జగ్గారెడ్డి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ పండుగ , అందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని కోరుకుని గౌరమ్మను

పూజించే పండుగ బతుకమ్మ అని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, టీఎన్జీవోస్ మహిళా నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులవే కక్షపూరిత రాజకీయాలు



- నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట: బీఆర్ఎస్ నాయకులే కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వారి ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్ద శంకరంపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల మంజూరును తాను ఒక్కటి కూడా ఆపింది లేదని ఈ విషయం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు ఇప్పించేలా చర్యలు తీసుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కుల మంజూరులో ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్ హయాంలోని అందరికీ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివా సరావు.. మండల అధ్యక్షుడు రాయిని మధు. దానం పల్లి నారా గౌడ్.. రాజేందర్ గౌడ్..ఆర్య ఎన్ సంతోష్.. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఝరాసంగం సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ తిరుమలరావు అద్వర్యంలో బుధవారం ఝరాసంగం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.మహిళసంఘాల సభ్యులు,అంగన్వాడీ కార్యకర్తలు,వివిధ ప్రభుత్వ కార్యలయాల సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి తెలంగాణ పాటలు పాడుతూ కోలాటాల మధ్య తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను చాటారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ రావు,ఏపీఎం బాగయ్య,మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షులు హన్మంత్ రావుపాటీల్,ఆర్ఐలు,సీసీలు,వీఓఏలు పాల్గొన్నారు.

# పటాన్ చెరు కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

- అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు
- మూడు రోజులపాటు పటాన్ చెరులో క్రీడా సంబరాలు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు సెప్టెంబర్ 24, (సిరి న్యూస్) :** మరో మారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్ చెరు కేంద్రంగా నిలవబోతోంది. 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను పటాన్ చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయుల తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్ చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానంలో నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారుల తో పాటు వంద మంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన అవసరం




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలోని స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో, జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బి. సౌజన్య శిక్షణ పొందుతున్న టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ విద్యార్థినులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహ నిర్బంధం, పి ఓ హెచ్ ఎస్ చట్టం, భార్యాభర్తల మధ్య కలహాలు వంటి అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయడం ఎంత ముఖ్యమో చెప్పారు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం పొందేందుకు మేము మీ వెన్నంటే ఉంటాము అని హామీ ఇచ్చారు. మహిళల హక్కులను రక్షించే వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం డైరెక్టర్ ఎం.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

# అదనపు ఎస్పీని కలిసిన రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం సభ్యులు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా భాద్యతలు స్వీకరించిన సి.హెచ్. రఘునందన్ రావు, అదనపు.ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన, పుష్పగుచ్ఛం అందజేసిన సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం సభ్యులు.. అదనపు ఎస్పీ గారిని కలిసిన వారిలో బి ఎల్లయ్య ప్రెసిడెంట్, యం. మహేష్ జనేరల్ సెక్రెటరీ, సభ్యులు ఎ. ప్రభాకర్ రావ్, సయ్యద్ జహింగీర్, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, సురేష్, జీవన, కిష్టయ్య, మాణిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

- అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



**అమీన్ పూర్, సెప్టెంబర్ 24 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో యాక్సిస్ బ్యాంక్ నూతన శాఖను ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నూతన బ్యాంకులు ఏర్పాటు కావడం సంతోషకరమని.. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, సీనియర్ నాయకులు నందారం రమేష్ గౌడ్, చౌటకూరి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి అందరిని చల్లగా దీవించాలి



• మైనంపల్లి హనుమంతరావు

మనోహరాబాద్, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) : రాష్ట్ర ప్రజలపై, పాడి పంటలపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై దుర్గమ్మ తల్లి చల్లగా దీవించాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి తో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ దుర్గాదేవి భక్తులు ఎంతో నియమ నిష్టలతో దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అమ్మవారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చల్లగా దీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ ఏడు సమృద్ధిగా వర్షాలు కురవడంతో పాడిపంటలు అభివృద్ధి చెంది రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవిని కోరామన్నారు. ముఖ్యంగా మహిళలకు బతుకమ్మ పండుగ, ప్రజలకు దసరా పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గమాత అనుగ్రహంతో ప్రజలు క్షేమంగా ఉండాలి



తూప్రాన్, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్): దుర్గామాత అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని తూప్రాన్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి పేర్కొన్నారు. తూప్రాన్ లోని మహంకాళి దేవాలయంలో గత 27 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి దంపతులు అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవాని మాతకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మాలాధారణ వేసిన భక్తులు అమ్మవారి ఎదుట నృత్యాలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కోటేశ్వరరావు, తాజా మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేశం, తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్, బీజేపీ మండల సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, ఆలయ పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి




• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) : అక్టోబర్ మొదటి వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి అధికారులంతా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా కొనుగోలు ప్రక్రియ జిల్లాలో కొనసాగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు చెప్పారు.. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో 04 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. మిల్లులు సిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికీ జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ధాన్యం తరలించే విషయంలో లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.గోదాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 5,67,841 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 3,82,502 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా 1,58,497 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఏడి అగ్రికల్చర్ దేవ్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ రవాణా శాఖ అధికారి వెంకన్న కోఆపరేటివ్ అధికారి కరుణాకర్ జిల్లా పౌర సరఫరాల అధికారి,నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, అడిషనల్ డిఆర్డిఓ, సరస్వతి,మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ నాణ్యతను పరిశీలించిన జిల్లా సివిల్ సప్లై అధికారి




చిన్న శంకరంపేట సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) : జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యనందం చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లిలోని హెచ్.పి పెట్రోల్ పంపును బుధవారం తనిఖీ చేశారు పెట్రోల్, డీజిల్ కొలతలను డేన్సిటి ద్వారా నాణ్యతను పరిశీలించారు అనంతరం జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యనందం మాట్లాడుతూ పెట్రోల్ పంపు లో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ఉందని నిర్వహణ సక్రమంగా జరుగుతుందని తెలిపారు. అలాగే పెట్రోల్ బంక్ లో మరుగుదొడ్లు, త్రాగునీరు, పరిశుభ్రత, సక్రమంగా ఉండేలా చూడాలని యాజమాన్యాన్ని సూచించారు.

# బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

• జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

• జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



శివంపేట్ సెప్టెంబర్ 24 (సిరి న్యూస్): శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి అమ్మవారిప్రత్యేక పూజలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నా ము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండలు శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## ఇంటి కాంపౌండ్ హాల్ లో గంజాయి మొక్క



నారాయ ణ ఖేడ్ సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం లోని దేవునిపల్లి గ్రామానికి చెందిన చిన్న నేమిల మల్లేశం,25 తన ఇంటి కాంపౌండ్ వాల్ లోపల ఎవరూ గుర్తు పట్టకుండా గంజాయి మొక్కను పెంచుతున్నాడు అన్న దైన సమాచారం మేరకు ఎస్ ఐ వారి సిబ్బంది వెళ్లి తనికి చేయగా ఒక గంజాయి మొక్క కనబడగా వెంటనే దాన్ని తొలగించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయం తెలిసిన కంగ్టి,సి ఐ వెంకట రెడ్డి. సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎవరైనా ఎక్కడైనా ఒక్క గంజాయి మొక్కను పెంచినా వారిపై చట్ట పరంగా కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలోని ప్రజలు ఇట్టి విషయం గమనించి ఎవరు కూడా గంజాయి మొక్కలను పెంచరాదు అని ఒకవేళ పెంచితే గవర్నమెంట్ పథకాలు ఆపివేయడం జరుగుతుందని సి ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.



# పూర్తి పారదర్శకంగా కేసుల పరిశోధన ఉండాలి

**సంగారెడ్డి, ( సిరిన్యూస్) :** దసరా/బతుకమ్మ పండుగలు ఉన్నందున అధికారులు సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా కేసుల పరిశోధన ఉండాలి. కేసుల చేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించుకోవాలి. దసరా/బతుకమ్మ పండుగలు ఉన్నందున అధికారులు సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి. సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామాలలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఓఈ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు, కేసుల పరిశోధనలో ఈ సాక్షా టెక్నాలజీని ఉపయోగించాలని తెలిపారు. ప్రతి నెలలో రిపోర్టు అవుతున్న కేసులలో 50% కేసులు ఆ నెలలోనే పరిశోధన పూర్తిచేసి ఫైనల్ చేయాలని సూచించారు. కేసుల పరిశోధనలో ఎలాంటి జాప్యం వహించకూడదు.. కేసు నమోదైన వెంటనే ఇన్వెస్టిగేషన్ చేసి నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలి. 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, యంఓ అపెండర్స్, సస్పెక్ట్లు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, మరియు సిద్దిపేట డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



# గాయపడ్డ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన సిఐటియు నాయకులు సదాశివపేట మండలం సిద్ధాపూర్ లో గల ఎరాన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకులు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు.. డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారు.. ఈసందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.. యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగి కార్మికులు తీవ్ర గాయాల పాలైనారని అన్నారు.. గాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్ తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పరిశ్రమ ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

# జీర్లపల్లి శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**ఝరాసంగం సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** ఝరాసంగం మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం సుమారు ఐదు గంటల 30 నిమిషాల సమయంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పోలీసులు దాడి చేశారు. జీర్లపల్లి, చిలమామిడి గ్రామాలకు చెందిన ఏడుగురు వ్యక్తులు అక్కడ పేకాటలో నిమగ్నమై ఉన్నట్లు గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ 21,310 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు



# క్వాలిటీ ఇన్వెష్టిగేషన్ చేపట్టాలి

- పెండింగ్ కేసులపై దృష్టిపెట్టాలి
- క్రైమ్ హాట్ స్పాట్ లను గుర్తించాలి
- నిఘా కట్టుదిట్టం చేయాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- స్టేషన్ పరిసరాల శుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, క్రైమ్ వెహికల్స్, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** వార్షిక తనిఖీలలో భాగంగా నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ సందర్శించారు. నారాయణఖేడ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, సీజ్ చేసిన క్రైమ్ వెహికిల్స్ ను తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ భాదితులకు అండగా నిలవాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే.. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్-2 మ్యాప్ లో నమోదు చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్ లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు విద్యా సంస్థలలో, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డైల్-100 కాల్స్ కు బ్ల్యూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి, నేరాస్థలానికి చేరుకోవాలని, త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. స్టేషన్ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఎస్.హెచ్.ఓ విద్యాచరణ్ రెడ్డి, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో ఎస్పి వెంబడి నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.








# ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి ముందు తరాలకు అందించాలి




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 24 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ నూతన మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ ప్రొబిషన్ సహకారంతో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ ప్రొబిషన్ శాఖ సిఐ రఘునాథ్ రెడ్డి, ఎస్ఐ కుమారస్వామి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా ఒక మొక్కను నాటాలని రాబోయే తరాలకు ఈ మొక్కలే పెరిగి చెట్లయి ఉపాధి కల్పిస్తాయి అన్నారు. ప్రతి గౌడ సోదరుడు, కల్లుగీత కార్మికులు ఈత మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ రాజు, సంతోష్,శివకుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు నరసింహా గౌడ్, నిజాంపేట్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ గౌడ్, సతీష్ గౌడ్, దుర్గా గౌడ్ సాయ గౌడ్ పాల్గొన్నారు.




# ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ 2, 3, 4 ల ఆధ్వర్యంలో 56వ ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ ఎన్. ఎస్.ఎస్. స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని, మహాత్మా గాంధీ 100వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలనే ఉద్దేశముతో మహాత్మా గాంధీ కన్న కలలను వాస్తవము చేయడానికి, యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో 1969లో ఎన్ఎస్ఎస్ ని స్థాపించడము జరిగిందని తెలిపినారు. ప్రస్తుతము జాతీయ సేవా పథకం ప్రపంచంలోనే యువతరాన్ని కలిగిన అతి పెద్ద స్వచ్ఛంద సంస్థని, ఎన్.ఎస్.ఎస్. మోటో నాట్ మీ బట్ యు అని, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రత్యేక శీతాకాల శిబిరాలు, జాతీయ సమైక్యత శిబిరాల ద్వారా అనేక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపినారు.